జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 13 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 5

### నియోజకవర్గానికి రూ.186 కోట్ల

# హెచ్ఏఎం నిధులు మంజూరు

- బీటీ రోడ్లు, వంతెనల అభివృద్ధికి భారీ నిధులు..! దసరా లోపు పనులు ప్రారంభం
- పినపాక రూపురేఖలు మార్చేస్తా
- 15 ఏళ్ల నిర్వహణతో

హెచ్ఏఎం రోడ్లు -ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డికి ఎమ్మెల్యే పాయం కృతజ్ఞతలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి** పినపాక నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నియోజకవర్గంలోని

మిగతా 2 లో...

---

- ఏడుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు అధికారిక వెల్లడి
- మరో 35 మంది వివరాలు ఏమయ్యాయి?
- నిద్రించే సమయంలోనే కాటుకు గురవుతున్నట్లు సమాచారం
- బాధిత విద్యార్థినులందరికీ వైద్యం అందించాలని తల్లిదండ్రుల డిమాండ్
- ప్రిన్సిపల్, సిబ్బంది పాత్రపైనా విచారణ జరపాలన్న అభిప్రాయాలు

# ఇంకా గోప్యత ఎందుకు..?



ప్రజాజ్యోతి

సారపాక మైనారిటీ కళాశాలలో..

ఎలుకల దాడి?!

**ప్రజా జ్యోతి కథనంతో కదిలిన జిల్లా యంత్రాంగం**

సారపాకలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల వసతి గృహంలో ఎలుకల బెడదపై ప్రజాజ్యోతి శుక్రవారం ప్రచురించిన కథనంతో జిల్లా యంత్రాంగం స్పందించి విచారణకు కదిలింది. అయితే ఇప్పటివరకు ఏడుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు అధికారికంగా వెల్లడవుతుండగా.. మరో సుమారు 35 మంది విద్యార్థినులు కూడా కాటుకు గురైనట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. దీంతో అసలు ఎంతమంది విద్యార్థినులు ఎలుకల కాటుకు గురయ్యారు? విషయం ఎలాగో బయటికి వచ్చింది కాబట్టి అన్ని విషయాలు చెబితే సరిపోతుంది కదా..? ఇప్పటికైనా పూర్తి వివరాలు ఎందుకు వెల్లడించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

● భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,/ బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

---

### అకాల వర్షం.. రైతుకు

# వరమా? శాపమా?



- రోజుల నిరీక్షణకు తెర.. భద్రాద్రి రైతుల్లో చిగురించిన ఆశలు
- పొలాల్లో పెరిగిన తేమ.. పంటలకు కొత్త ఊపిరి
- ఒక్కసారిగా కురిసిన వానతో రైతుల్లో ఉత్కంఠ
- భారీ వర్షాలు కొనసాగితే పంట నష్టంపై ఆందోళన
- మిరప, పత్తి పంటలపై ప్రభావం పడే అవకాశం

**చుంచుపల్లి, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం కురిసిన అకాల వర్షం రైతుల్లో భిన్నమైన పరిస్థితిని తీసుకొచ్చింది. వానల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు తాజా జల్లులు కొంత ఊరటనివ్వగా.. మరోవైపు భారీ వర్షాలు కొనసాగితే పంటలకు నష్టం వాటిల్లుతుందన్న భయం వెంటాడుతోంది. ఇప్పటికే పలు చోట్ల నేలలో తేమ తగ్గి పంటలు

మిగతా 2 లో...

---

### సింగరేణి కీర్తిని

# కోల్ ఇండియా స్థాయిలో నిలబెట్టాలి

- ఏరియా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...
- ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యోగ క్రీడాకారులు
- క్రీడలకు సింగరేణిలో రూ.1.35 కోట్ల బడ్జెట్..! గతేడాది కంటే రూ.10 లక్షలు పెంపు
- భద్రాద్రి స్టేడియంలో సందడిగా స్పోర్ట్స్ మీట్
- 500 మంది నూతన ఉద్యోగులకు క్రీడా సౌకర్యాలు
- ఏరియా జీఎం : దుర్గం రాంచందర్




5 లో...

---

### అనుమానాస్పద స్థితిలో

# వ్యక్తి దారుణ హత్య

- మృతుడి మృతిపై పలు అనుమానాలు.. హత్య కోణంలో పోలీసుల దర్యాప్తు
- డీఎస్పీ వెంకన్న బాబు, సీఐ సత్యనారాయణ, ఎస్సై సోమేశ్వర్

**ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండలంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో దారుణంగా మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ సుద్దరేవు గ్రామంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న పూనెం రామ్ నారాయణ (50) మర్కోడు–జల్లేరు వాగు సమీపంలో మృతదేహంగా కనిపించాడు. మృతుడి ఛాతిపై



మిగతా 2 లో...

## నియోజకవర్గానికి రూ.186 కోట్ల హెచ్ఏఎం నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)

బీటీ రహదారులు, వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం హెచ్ఏఎం నిధుల నుంచి సుమారు రూ.186 కోట్ల భారీ నిధులు మంజూర య్యాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అవసరమైన రహదారులు, వంతెనల అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

**దసరా లోపు పనులు ప్రారంభం...**

నియోజకవర్గంలో దసరా పండుగలోపే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చేపట్టబోయే పనులకు సుమారు 15 సంవత్సరాలపాటు నిర్వహణ బాధ్యత కూడా సంబంధిత నిర్మాణ సంస్థలదే ఉండే విధంగా హెచ్ఏఎం విధానంలో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీంతో రోడ్ల మరమ్మతులు, నిర్వహణ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించ నుందని అన్నారు. ఈ నిధులతో నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పనులను వేగంగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో నిధులు సమకూర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అకాల వర్షం.. రైతుకు వరమా? శాపమా?

(మొదటి పేజీ తర వాయి...)



నీటి కోసం ఎదురుచూ స్తున్న సమయంలో కురి సిన జల్లు కొంత ఉపశ మనం కలిగించింది. అయితే వర్ష తీవ్రత పెరిగి పొలాల్లో నీరు నిలిచేవర స్థితి ఏర్పడితే పంటలకు నష్టం తప్పదన్న ఆందో ళన వ్యక్తమవుతోంది.

**వర్షంతో పంటలకు ఊరట..**

జిల్లాలో ప్రధానంగా సాగవుతున్న మిరప, పత్తి, కూరగాయల పంటలకు ప్రస్తుత వర్షం కొంత ప్రయోజనకరంగా మారే అవకాశం ఉంది. నేలలో తేమ పెరగడంతో వర్షాధార పంటలకు అవసరమైన నీరు అందనుంది. వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంటలకు ఈ తేమ కొంత ఊపిరి నివ్వనుంది. అలాగే చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లోకి వరదనీరు చేరితే సాగునీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉంది. దీంతో కొంతకాలంగా వాన కోసం నిరీక్షిస్తున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. అయితే ఈ ప్రయో జనం ఎంతకాలం నిలుస్తుందన్నది రానున్న వాతావరణ పరిస్థితులపైనే ఆధా రపడి ఉంది.

**భారీ వర్షంతో ముప్పు..**

మరోవైపు వర్ష తీవ్రత పెరిగితే పరిస్థితి ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. పొలాల్లో నీరు నిలిచిపోతే మిరప, పత్తి, కూరగాయల సాగులో అధిక తేమ కార ణంగా వేరుకుళ్లు, తెగుళ్లు, ఇతర వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. పంట పరిపక్వ దశకు చేరుకున్న ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిస్తే మొక్కలు నేలకొరిగి దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో రైతులు పొలాల్లో నీటి నిల్వను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన సంర క్షణ చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**వానతోనే ఆశ.. వానతోనే ఆందోళన**

భద్రాద్రి జిల్లాలో నేడు కురిసిన అకాల వర్షం ఒకవైపు ఎండిపోతున్న నేలకు తేమను అందించి పంటలకు ఉపశమనం కలిగించగా.. మరోవైపు వర్ష తీవ్రత పెరిగితే ఎదురయ్యే ముప్పును గుర్తుచేసింది. ప్రస్తుతం అన్నదాతల దృష్టంతా రానున్న వాతావరణంపైనే ఉంది. అవసరమైనంత తేమను అందించే వర్షం పంటకు వరం.. పొలాలను ముంచే స్థాయికి చేరితే అదే వర్షం శాపంగా మారే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో వర్షపాతం ఎలా కొనసాగుతుందన్నదే భద్రాద్రి రైతుల పంటల భవిష్యత్తును నిర్ణయించనుంది.

- ఏడుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు అధికారిక వెల్లడి
- మరో 35 మంది వివరాలు ఏమయ్యాయి?
- నిద్రించే సమయంలోనే కాటుకు గురవుతున్నట్లు సమాచారం
- బాధిత విద్యార్థినులందరికీ వైద్యం అందించాలని తల్లిదండ్రుల డిమాండ్
- ప్రిన్సిపల్, సిబ్బంది పాత్రపైనా విచారణ జరపాలన్న అభిప్రాయాలు

# ఇంకా గోప్యత ఎందుకు..?




**ప్రజా జ్యోతి కథనంతో కదిలిన జిల్లా యంత్రాంగం**

**సారపాకలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల వసతి గృహంలో ఎలు కల బెడదపై ప్రజాజ్యోతి శుక్రవారం ప్రచురించిన కథనంతో జిల్లా యంత్రాంగం స్పందించి విచారణకు కద లింది. అయితే ఇప్పటివరకు ఏడుగురు విద్యార్థినులను ఎలుకలు కరిచినట్లు అధికారి కంగా వెల్లడవుతుండగా.. మరో సుమారు 35 మంది విద్యార్థినులు కూడా కాటుకు గురైనట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. దీంతో అసలు ఎంతమంది విద్యార్థినులు ఎలుకల కాటుకు గురయ్యారు? విషయం ఎలాగో బయటికి వచ్చింది కాబట్టి అన్ని విషయాలు చెబితే సరిపోతుంది కదా..? ఇప్పటికైనా పూర్తి వివరాలు ఎందుకు వెల్లడించడం లేదన్న ప్రశ్నలు తలె త్తుతున్నాయి.**

● భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,/ బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

**● వివరాలు ఎందుకు గోప్యంగా?**

వసతి గృహంలో విద్యార్థినులు నిద్రించే సమయంలో ఎలుకలు కరిచి నట్లు సమాచారం. ముఖ్యంగా పాదం కింద ఉండే మెత్తటి భాగంలో కాటు పడితే రక్తస్రావం తక్కువగా ఉండే అవ కాశం ఉంది. దీంతో రక్తం ఎక్కువగా రాలేదన్న కారణంతో కొన్ని ఘటనలను తీవ్రంగా పరిగణించలేదన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాటు పడిన ప్రతి విద్యార్థినికి అవసర మైన వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచన మేరకు చికిత్స అందించాల్సిన అవసరం ఉంది. అయితే ఎలు కల కాటుకు గురైన ఏడుగురు విద్యా ర్థినులకు రాబిస్ నిరోధక ఇంజక్షన్లు ఇచ్చినట్లు విచారణ అధికారి తెలి పారు. ఈ ఏడుగురి పేర్లు ఆసుపత్రి రిజి స్టర్లలో అధికారికంగా నమోదై ఉండ టంతో.. ఆ ఏడుగురి వివరాలను మాత్రమే చూపించి ఘటనను అక్క డితో ముగించే ప్రయత్నం జరుగు తోందా? మరో సుమారు 35 మంది విద్యార్థినులు కూడా కాటుకు గురైనట్లు సమాచారం ఉన్నప్పటికీ వారి వివ రాలు ఎందుకు అధికారికంగా బయ టకు రావడం లేదు? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రధానంగా మారాయి. శుక్ర వారం జరిగిన విచారణలోనూ ఆసు పత్రి రికార్డుల్లో నమోదైన ఏడుగురి వివ రాలకే ప్రాధాన్యం ఇచ్చి మిగిలిన ఘట నలను పక్కన పెడుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మిగిలిన విద్యార్థినులకు వైద్యం అందిం చారా? వారి వివరాలు ఎందుకు నమోదు కాలేదన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**● ప్రైవేట్ భవనంలో హాస్టల్..**

మరోవైపు విద్యార్థినుల హాస్టల్ ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భవనంలో కొనసా గుతున్నట్లు సమాచారం. ఇందుకు యాజమాన్యం నెలవారీ అద్దె చెల్లిస్తు న్నట్లు తెలుస్తోంది. అయితే విద్యా ర్థినులు నివసించే ఈ భవనంలో ఎలు కలు ప్రవేశించకుండా అవసరమైన సదుపాయాలు ఉన్నాయా? భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది. భవనంలోని సదుపాయాల లోపాలే ఎలుకల బెడదకు కారణమయ్యాయా? ముందుగానే సమస్యను గుర్తించినప్ప టికీ చర్యలు తీసుకోలేదా? అన్న అంశా లపైనా స్పష్టత రావాల్సి ఉంది. అయితే ప్రిన్సిపల్, సంబంధిత సిబ్బందికి ఈ విషయం ముందుగానే తెలిసినా ఉన్న తాధికారులకు ఎందుకు పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వలేదన్నది మరో కీలక ప్రశ్నగా మారింది. ఇక్కడే వీళ్ళ పాత్ర పై పలు అనుమానాలు రేకె త్తిస్తున్నాయి. అయితే విద్యార్థినుల భద్ర తకు సంబంధించిన ఘటనపై పూర్తి వివరాలు అధికారుల దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదన్నది విచారణలో తేలాల్సి ఉంది.

## సమగ్ర విచారణ అవసరం..

ఘటనపై విజిలెన్స్, ఆర్ఎల్సీతో పాటు జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. అయితే విచారణ కేవలం అధికారికంగా నమోదైన ఏడుగురు విద్యార్థినులకే పరిమితం కాకుండా.. మొత్తం ఎంతమంది కాటుకు గురయ్యారు? బాధితులందరికీ వైద్యం అందిందా? మిగిలిన విద్యార్థినుల వివరాలు ఎందుకు బయటకు రాలేదు? ఘటనపై ఉన్నతాధికారులకు ఎప్పుడు సమాచారం ఇచ్చారు? అనే అంశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా విద్యా ర్థినులు నిద్రించే వసతి గృహంలో ఎలుకల సంచారం కొనసాగడం ఆందో ళన కలిగించే అంశంగా మారింది. ఒకవేళ ఎలుకల స్థానంలో విషసర్పాలు వంటి ప్రమాదకర పరిస్థితి ఏర్పడితే బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. అందువల్ల అసలు బాధితుల సంఖ్యను నిర్ధారించి, కాటుకు గురైన ప్రతి విద్యార్థినికి అవసరమైన వైద్యం అందించడంతో పాటు ఘటనను ఇంత కాలం ఎందుకు గోప్యంగా ఉంచారన్న విషయాన్ని కూడా అధికారులు నిగ్గు తేల్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి...)

కత్తితో దాడి చేసినట్లు ఆనవాళ్లు ఉండటంతో ఇది హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం.. పూనెం రామ్ నారాయణ వలస గొత్తికోయ తెగకు చెందిన వ్యక్తి. గతంలో కొన్ని నెలలపాటు లొద్దిగూడెం గ్రామంలో నివాసం ఉన్న ఆయన అనంతరం సుద్దరేవు గ్రామానికి వచ్చి గత రెండు, మూడు సంవత్సరాలుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. దయ్యం పట్టిందని భావించిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పూజలు చేసి నయం చేస్తాడనే ప్రచారం కూడా స్థానికంగా ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే శనివారం మర్కోడు జల్లేరు వాగు ఒడ్డున రామ్ నారాయణ మృత దేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. మృతుడి ఛాతిపై కత్తితో దాడి చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు ఎస్సై సోమేశ్వర్ తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్, సీఐ సత్యనారాయణ, డీఎస్పీ ఎస్. వెంకన్నబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. మృతుడి మృతికి గల అసలు కారణాన్ని తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ప్రస్తుతం నివాసం ఉంటున్న సుద్దరేవు గ్రామంలోనూ విచారణ చేపట్టి, వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై డీఎస్పీ యు. వెంకన్న బాబు. సీఐ. సత్యనారాయణ. ఎస్ఐ. సోమేశ్వర్ మాట్లాడుతూ.. మృతుడి ఛాతిపై గాయాలున్న నేపథ్యంలో హత్య జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం మృతుడి మరణానికి సంబంధించిన అసలు కారణం మరింత స్పష్టమవుతుందని చెప్పారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, నిందితుల వివరా లను విచారణ ద్వారా వెలుగులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం



**ఇల్లందు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** లోక్ అదాలత్ లో రాజీ మార్గమని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి స్వరూప కాటం అన్నారు. శనివారం స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణలో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేక్షంలో పెట్టుకున్న రాజీ పడదగిన పోలీస్ కేసులు, గృహ హింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు ఇట్టి కేసులు ఇరు వర్గాలు వచ్చి పంతాలకు పోకుండా రాజీ కుదుర్చుకున్నట్టయితే తమ విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకున్న వారు అవుతారన్నారు. ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకుని అవకాశం కూడా ఉండదని, ఇరు వర్గాలు కూడా గెలిచినట్లే అవుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో 583 కేసులు పరిష్కరించబడ్డాయని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు మండల న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు అరటి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే యండి ఖాసిం, సీనియర్ న్యాయవాదులు బాలకృష్ణ, దంతాల ఆనంద్, పప్పుల గోపీనాథ్, జూనియర్ న్యాయవాదులు కీర్తి కార్తిక్, మామిడి సత్య ప్రకాష్, పైల జయప్రకాష్, కె ఉమామహేశ్వరరావు, ఎస్ సత్యనారాయణ దొర, ఎస్ బన్సీలాల్, కోర్టు సూపరింటెంట్ శ్రీరంగం రామకృష్ణ, పోలీస్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం





**కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** పాల్వంచ పట్టణంలో సుమారు 50 సంవత్సరాల క్రితం మొట్టమొదటిసారిగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన వర్తక సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేష్ మండపం వద్ద భక్తుల కోసం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలువాది ప్రకాష్ మాట్లాడుతూ ఈశ్వర్ గణేష్ మహల్ నందు ఈనెల 14న ఉదయం 9:50కు సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందన్నారు, గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ మండపం దగ్గరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని సౌకర్యాలను ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్షి లు పర్యవేసిస్తారని తెలిపారు, నవరాత్రి మహోత్సవాల్లో ప్రతిరోజు సాయంత్రం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అష్టోత్తర పూజలు, కుంకుమ పూజలు, శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు, అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు, అవార్డులు అందజేయనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కావున పాల్వంచ పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పవర్ఫుల్ వర్తక సంఘం విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి మహోత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని కోరారు.

## లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిలను పంపిణీ




**అశ్వారావుపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12** అశ్వారావుపేట లయన్స్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా లయన్ కంచర్ల రమేష్ సహకారంతో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు దానిలో భాగంగా ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా అశ్వారావుపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు ఆధ్వర్యంలో మరియు కంచర్ల రమేష్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సుమారు 1000 మట్టి గణపతి వినాయకులను భక్తులకు ఉచితంగా అందజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మరియు అశ్వారావుపేట ఎస్సై యయాతి రాజు పాల్గొని భక్తులకు ఉచిత మట్టి గణపతులను అందజేసినారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు యూఎస్ ప్రకాష్ , కోటగిరి మోహన్ రావు బలమూరి సూర్య రావు జూపల్లి రమణారావు మేడవరపు శ్రీనివాసరావు, సమయమంతుల మహేశ్వర రావు గారు కంచర్ల భాస్కర్ రావు కంచర్ల రమేష్ సుబ్బారావు చీమకుర్తి వెంకటేశ్వరరావు తాడేపల్లి రవి దోబుగుంట్ల దుర్గారావు సుబ్రహ్మణ్యం శ్రీను తిరుమల శెట్టి వెంకన్న దేవరాజు జలిపల్లి లక్కదాసు సురేష్ తదితరులు పాల్గొన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అశ్వారావుపేట మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసినారు మరియు లైన్స్ క్లబ్ అశ్వారావుపేట సభ్యులు చేసేటువంటి సేవా కార్యక్రమాలను కొనియాడారు మరియు మట్టి గణపతి యొక్క ఆవశ్యకతను తెలిపి పర్యావరణాన్ని కాపాడడంలో మట్టి గణపతులను ఉపయోగించడం వలన పర్యావరణ పరిరక్షణ కలుగుతుంది ప్రకృతి పండగ అని చెప్పినారు.

# హామీలు నెరవేర్చమనడం నేరమా

- **బీఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్**



**చర్ల, సెప్టెంబర్ 12:(ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజల తరపున పోరాటాలు చేస్తుంటే అరెస్టులు, సస్పెన్షన్లు చేయడం ఏమిటని బీఆర్ ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో–కన్వీనర్ ఐనవోలు పవన్ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పటి వరకు అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. హామీల అమలును డిమాండ్ చేస్తూ బీఆర్ ఎస్ ప్రజల తరఫున నిరసనలు చేపడితే అరెస్టులు చేయడం, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు కుల రాజకీయాలను తెరపైకి తీసుకురావడం సరికాదన్నారు.బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్లచొక్కా లు ధరించి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ అసెంబ్లీకి వెళ్తుంటే వారిని అడ్డుకోవడం, పోలీసులతో దాడులు చేయించడం, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో దళితబంధు, పోడు భూములకు పట్టాలు, వివిధ వర్గాల సంక్షేమ పథకాలు అమలు చేశామని వారు అన్నారు . గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా గిరిజనులు, బీసీలు, ఇతర వర్గాల సంక్షేమం కోసం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇచ్చిన హామీలు, గతంలో మంజూరైన ఇళ్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు, వృద్ధులు, వితంతువులు, ఒంట రి మహిళలు, వికలాంగుల పెన్షన్ల అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు, మహిళలకు తు లం బంగారం, రూ.500కే గ్యాస్, మహిళలకు నెలకు రూ.2,500, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటోడ్రైవర్లకు రూ.12 వేలు వంటి హామీలను అమలు చేయాలని కోరారు.అలాగే రైతులు, మహిళలు, పేదలకు సంబంధించిన వివిధ సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు కోసం బీఆర్ ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల పోరాటంతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ ఎస్ పార్టీ నిరంతరం ప్రజల తరపున పోరాటాలు కొనసాగిస్తుందని వారు అన్నారు.

## జనసేన తెలంగాణ శంఖారావానికి తరలిరండి

- **ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ మోకాళ్ళ నాగ స్రవంతి**



**ఇల్లందు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మంలో నిర్వహించనున్న తెలంగాణ శంఖారావం కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ అభిమానులు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని జనసేన ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ మోకాళ్ళ నాగ స్రవంతి కోరారు. శనివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, ప్రజలకు మరింత చేరువగా పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లే ల క్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పా ర్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన అభిమానులు సమన్వయంతో పనిచేసి కా ర్యక్రమానికి భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. తెలంగాణలో జ నసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. యువత, మహిళ లు, విద్యావంతులు, సామాన్య ప్రజలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ శంఖారావం కా ర్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుంచి జనసేన శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చే సేందుకు ఇప్పటికే స్థానికంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ శం ఖారావం నేపథ్యంలో జనసేన కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొందని, పా ర్టీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. తెలంగాణ లో జనసేన బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో జనసేన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు.

## సొంత ఖర్చులతో పిచ్చి మొక్కల తొలగింపు



**ఇల్లందు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, పేరుకుపోయిన చెత్తను శనివారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి తన సొంత ఖర్చులతో జెసిబితో శుభ్రం చేయించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేశారు. వార్డులో పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల స్థానిక ప్రజలు పోర్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి సేవా గుణాన్ని అభినందించారు.

## వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

- **డీజేలకు అనుమతి లేదు: ఎస్సై విజయసింహారెడ్డి**
- **ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి**



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్‌లో స్థానిక ఎస్సై విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్సై సూచించారు. డీజేలకు ఈసారి అనుమతి లేదని, లౌడ్‌స్పీకర్లను అధిక శబ్దంతో వినియోగించి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని తెలిపారు. రోడ్లపై రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు అడ్డుగా ఉన్నాయా లేదా ముందుగానే పరిశీలించి, అవసరమైతే విద్యుత్ శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు. రాత్రివేళ ఎక్కువసేపు లౌడ్‌స్పీకర్లు వినియోగించకుండా నిబంధనలు పాటించాలన్నారు. నిమజ్జనం చేసే తేదీ, సమయాన్ని ముందుగానే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఉత్సవ కమిటీ సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై విజయసింహారెడ్డి కోరారు.

## అన్ని కార్మిక సంఘాలను సమానంగా ఆహ్వానించాలి

- గుర్తింపు, ప్రాతినిత్య సంఘాల కాలపరిమితి ముగిసిపోయింది
- ఏరియా జిఎం దుర్గం రాంచందర్ కు మెమొరాండం సమర్పించిన సిఐటియు



**మణుగూరు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** గుర్తింపు, ప్రాతినిత్య సంఘాల నిర్ణీత కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలను సమానంగా ఆహ్వానించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ డిమాండ్ చేసింది. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏరియా జిఎం మరియు ఓసి-2 మేనేజర్ కు అధికారికంగా మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం యొక్క రెండు సంవత్సరాల అధికారిక కాలపరిమితి ముగిసిపోయిన నేపథ్యంలో తక్షణమే వేతనాల నుండి చేపట్టే చందా రికవరీలను నిలిపివేయాలని కోరారు. అంతేకాకుండా సింగరేణి వ్యాప్తంగా తదుపరి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అధికారికంగా నిర్వహించే వరకు యాజమాన్యం ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకుండా అన్ని కార్మిక సంఘాలను చర్చలకు మరియు విధులకు సమానంగా ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మణరావు, వల్లూరు వెంకటరత్నం, మహమ్మద్ ముజాఫర్ రాష్ట్ర కమిటీ సభ్యులు, గోలెం సాయికృష్ణ రాష్ట్ర ఆఫీస్ బేరర్, ముత్యాల సుమన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎం. బిక్షపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ముందడుగు..! 12 అంగుళాల మట్టి విగ్రహాలు ఉచితం
- సెప్టెంబర్ 13, 14 తేదీల్లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ
- మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం - ప్రజలకు పిలుపునిచ్చిన సింగరేణి జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో 12 అంగుళాల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు శనివారం మణుగూరు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జలాశయాలు, పర్యావరణం కలుషితమవుతున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఈ ఏడాది కూడా పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉచితంగా అందించాలని నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 13, 14 తేదీల్లో నిర్ణయించిన ప్రదేశాల్లో ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో మట్టి విగ్రహాలను తీసుకొని వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీఎం రామచందర్ కోరారు. మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాన్ని ప్రజలందరూ పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యం

- మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ శివ నాయక్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి )** భద్రాచలం పట్టణంలోని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివ నాయక్ పాల్గొని మాట్లాడారు, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంతోపాటు సమయం ఖర్చు ఆదా అవుతుందని అన్నారు, రాజకీయ అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి వేదికగా నిలుస్తుందనీ అన్నారు, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అనంతరం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి దుర్గాభవాని మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను సఖ్యతతో పరిష్కరించుకోవచ్చని, కోర్టులో పెండింగ్లో ఉన్న రరాజకీయ అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కక్ష దారులకు త్వరితగతిన ఉపశమనం లభిస్తుందనీ అన్నారు, అదేవిధంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన న్యాయవేదిక అని అన్నారు, న్యాయవాదులు కూడా కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు, భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసుల త్వరితగతిన పరిష్కారానికి సాధ్యమవుతుందని అన్నారు, లోక్ అదాలత్ లో భాగంగా భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో జరిమానా కేసులు 74 గాను రెండు లక్షల 50 వేలు ,రాజీ కేసులు 28, చెక్ బౌన్ కేసులో 15, రాజి కాగా బ్యాంకు కేసులు 27 గాను రూ 41, 41,600/ మొత్తం బ్యాంకుకు వసూలు అయ్యాయి, అదేవిధంగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 890 కి గాను రూ1, 95,900, అదేవిధంగా పెట్టి కేసులు 37కు గాను రూ6, 500, మొత్తం వసూల్ అయ్యాయి, లోక్ అదాలత్ కోర్టుకి వచ్చిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం, భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోటరీ అధ్యక్షులు ఎస్.కె అజీమ్, ప్రధాన కార్యదర్శి రాకేష్, కోశాధికారి కొత్త రామకృష్ణ, ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు, అదేవిధంగా శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కోర్టు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.




## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- కొసరాజు రామ్మోహన్



**చర్ల, సెప్టెంబర్ 12 :(ప్రజాజ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని ప్రయోజకులు కావాలని భద్రాచలం పట్టణానికి చెందిన కొసరాజు రామ్మోహన్ అన్నారు. తన మనవడు సాయి గగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా విద్యార్థి నిలయాల్లోని విద్యార్థులకు స్టీల్ భోజన ప్లేట్లు, పండ్లు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని, అందుకే మనవడి జన్మదినం సందర్భంగా వితరణ అందించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంస్థతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యతో వినయం, విధేయత అలవడతాయని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వనవాసీ సంస్థ ప్రభుత్వాల నుంచి ఎలాంటి సహాయం పొందకుండా దాతల సహకారంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న సంస్థకు దాతలు తమవంతు సహకారం అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చర్లలోని వనవాసీ శబరి బాలికా విద్యార్థి నిలయంలోని బాలికలకు వస్త్ర వ్యాపారి గుండెల రమేష్–రత్నకుమారి దంపతులు దుస్తులు పంపిణీ చేశారు. కొమరం భీం విద్యార్థి నిలయంలో కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వనవాసీ తరఫున మొట్టమొదటి బాలికా విద్యార్థి నిలయాన్ని చర్లలో ప్రారంభించినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం వనవాసీ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. బాలికలు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామ్మోహన్ సతీమణి రమాదేవి, రమేష్–రత్నకుమారి దంపతులు , గోగికార్ రాంలక్ష్మణ్, వరలక్షి , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీలు

- నల్గొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి
- యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం



**కొత్తగూడెం కలెక్టరేట్ , సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి )** ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచీ లాంటి వారని, వారి దిశా నిర్దేశంలో విద్యార్థులు తమ ప్రతిభకు పదునుపెట్టి ఉన్నతులుగా ఎదుగుతారని నల్గొండ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రమాదేవి అన్నారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె.బి. బాలు ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, భద్రాచలం మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్, టీజీఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య చేతులమీదుగా అవార్డులు అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే అంశాలు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాయన్నారు. ప్రతీ విద్యార్థి ఉపాధ్యాయులకు ముఖ్యమేనని అన్నారు, ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ బాల్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేశారని గుర్తుచేశారు. అనంతరం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, పాఠశాలలు దేవాలయాలు అయితే అందులో ఉపాధ్యాయులు దేవుళ్లతో సమానమని, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిపై మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు. జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రంగా ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు తమ తరగతిగదిలోని ప్రతి విద్యార్థికి విలువలతో కూడిన విద్యను అందిస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవ జిల్లా అధ్యక్షులు బి. వీరు నాయక్, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు సాయి క్రిష్ణ, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, రత్నాకర్, హనుమాన్ జిమ్ కమలాకర్, జుబ్బు, మొక్కల బాలు, రాజేష్, రంగ, సుభా ని, జయశ్రీ, వర ప్రసా ద్, బాలకృష్ణ , నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు వ్యాపారాల్లో సర్కార్ టీచర్లు బీజీ

- విధులకు గైర్హాజరు..! కొందరు టీచర్లపై విమర్శలు
- పాఠాలు గాలికి..! టీచర్ల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆవేదన
- ఉపాధ్యాయుల పనితీరుపై విచారణకు డిమాండ్
- పాఠాలు చెప్పని టీచర్లు - ప్రభుత్వ స్కూళ్లలో ఏం జరుగుతోంది..?
- జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపణలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి** ప్రైవేటు వ్యాపారాల్లో సర్కార్ టీచర్లు బీజీ అయిపోయారు.జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే కొందరు ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. పిల్లలను బడికి పంపిస్తే పాఠాలు సరిగా చెప్పడం లేదని, కొన్ని సందర్భాల్లో తరగతులకు హాజరు కావడం లేదని తల్లి దండ్రులు చెబుతున్నారు. మరికొందరు ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత వ్యాపారాలు, ఇతర కార్యకలాపాల్లో నిమగ్నమై విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు ఇప్పటికే దృష్టిసారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. గురువారం ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనంకు అధికారులు స్పందించకపోవడంతో కొందరు టీచర్లు అదే తీరును కొనసాగిస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, విధులకు గైర్హాజరయ్యే వారిపై, ప్రైవేట్ వ్యాపారాలు చేస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు, విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేగాక కొందరు టీచర్ల అకౌంట్స్ ను తనిఖీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- రమాదేవి జ్ఞాపకార్థం అన్నప్రసాదం ఏర్పాటు చేసిన పాలడుగుల కుటుంబ సభ్యులు





**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ మేనేజర్ శ్రీ పీవీ రమణ ఆదేశానుసారం కళ్యాణ మహోత్సవంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ సందర్భంగా కొత్తగూడెం వాస్తవ్యులు పాలడుగుల రమాదేవి జ్ఞాపకార్థం ఆమె కుమారులు పాలడుగుల నరేష్, పవిత్ర, మోహన్ రావు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. అన్నదాతల కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభిషేకాలు, అర్చనలు, కళ్యాణ మహోత్సవం విశిష్టతను సంతరించుకున్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సింగరేణి కీర్తిని కోల్ ఇండియా స్థాయిలో నిలబెట్టాలి

**మణుగూరు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** క్రీడల్లో నిరంతర సాధనతో ప్రతిభను చాటుతూ సింగరేణి కీర్తిని కోల్ ఇండియా స్థాయిలో నిలబెట్టాలని డబ్ల్యూపిఎస్ & జిఏ అధ్యక్షులు మరియు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పిలుపునిచ్చారు. శనివారం ఏరియా సింగరేణి కాలరీస్ డబ్ల్యూపిఎస్ & జిఏ ఆధ్వర్యంలో 2026–27 సంవత్సరానికి గాను ఏరియా స్థాయి క్రీడా పోటీలను పి.వి.కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఆహ్లాదకరమైన ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఉన్నత స్థాయిలో రాణించాలంటే సరైన శిక్షణతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల, క్రీడల పట్ల అంకితభావం ఎంతో అవసరమని సూచించారు. పోటీలలో తమ సామర్థ్యాన్ని అతిగా అంచనా వేసుకోవడం, ప్రత్యర్థి జట్టును తక్కువగా అంచనా వేయడం అపజయానికి దారితీస్తుందన్నారు. సింగరేణి సంస్థ క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంస్థవ్యాప్తంగా రూ.1.35 కోట్ల వార్షిక క్రీడా బడ్జెట్ ను ఆమోదించిందని, గత ఏడాది రూ.1.25 కోట్లతో పోలిస్తే ఈసారి రూ.10 లక్షల మేర పెంచడం ద్వారా క్రీడల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టమవుతోందని తెలిపారు. అదేవిధంగా 2026–27కి ఏరియా స్థాయి టోర్నమెంట్ల నిర్వహణ మరియు వార్షిక దినోత్సవ వేడుకలకు, బహుమతుల కోసం సింగరేణి పరిధిలోని 11 ఏరియాలకు కలిపి రూ.20.50 లక్షల బడ్జెట్ ను కేటాయించగా, ఇందులో మణుగూరు ఏరియాకు రూ.2 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. భద్రాద్రి స్టేడియంలో ఇప్పటికే అనేక రీజినల్, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయి పోటీలు విజయవంతంగా నిర్వహించడం వలన ప్రత్యేక గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. మణుగూరు ఏరియాలో సుమారు 500 మంది యువకులు సింగరేణి ఉద్యోగులుగా చేరిన నేపథ్యంలో వారి అవసరాలకు అనుగుణంగా సీఈఆర్ క్లబ్ మరియు పిసీఓఏ క్లబ్ లో రెండు సింథటిక్ కోర్టులు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఉద్యోగ క్రీడాకారులతో కాసేపు ఆటలు ఆడి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టూ జిఎం. డి.వెంకట రామారావు, ఏజిఎం (పర్సనల్) మరియు డబ్ల్యూపిఎస్ & జిఏ చీఫ్ కో–ఆర్డినేటర్ ఎస్.రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్, ఐ.ఎన్.టీ.యూ.సీ. వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సి.ఎం.ఓ.ఏ.ఐ. జనరల్ సెక్రటరీ మధన్ నాయక్, డీజీఎం (సివిల్) శివ ప్రసాద్, ఉద్యోగ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

- మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

**కొత్తగూడెం కలెక్టరేట్, పాల్వంచ / సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల కోసం ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ అందిస్తున్న వివిధ ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026–27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన ఎంబీబీఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీడీఎస్, ఇంజినీరింగ్, ఇంటర్ ఒకేషనల్, డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 4.50 లక్షల లోపు ఉండి, గత విద్యా సంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయం నుంచి పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, గత సంవత్సరం పొందిన మార్కుల జాబితా, విద్యార్థి బ్యాంకు పాస్ బుక్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వైద్య విద్యార్థులకు సంవత్సరానికి రూ.50 వేలు, ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.40 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.20 వేలు, ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు 15 వేల నిర్ణీత మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని తెలిపారు. ఇతర వివరాల కోసం ఫౌండేషన్ వెబ్‌సైట్ https://lic india.in ను సందర్శించాలని లేదా 8520860785 నంబర్‌ను సంప్రదించాలని యాకూబ్ పాషా సూచించారు.

## మట్టి గణపతితోనే పర్యావరణ రక్షణ

- సిఐ రాజు వర్మ
- మట్టి గణపతిని తయారుచేసిన ఉపసర్పంచ్ నాని



**చర్ల, సెప్టెంబర్ 12 :(ప్రజా జ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని చర్ల సీఐ రాజువర్మ అన్నారు . పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు.ఈ సందర్భంగా చర్ల మండలం లింగాపురం ఉపసర్పంచ్ నానితో మట్టి వినాయక విగ్రహాన్ని తయారు చేయించి ప్రజల్లో మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలను పూజించడం మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వారు తెలిపారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో నదులు, చెరువులు, వాగులు, ఇతర నీటి వనరులు కాలుష్యానికి గురికాకుండా ఉంటాయని అన్నారు.వినాయక చవితి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించడంతో పాటు పర్యావరణ పరిరక్షణను కూడా బాధ్యతగా తీసుకోవాలని అన్నారు . ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో మట్టి గణపతిని పూజించేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు సహజసిద్ధమైన మట్టి విగ్రహాలనే ప్రోత్సహించాలని తెలిపారు.వినాయక నవరాత్రుల అనంతరం విగ్రహాల నిమజ్జనం సమయంలో నీటి వనరులు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు వర్మ ,ఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఐ కేశవ్ ,ఉప సర్పంచ్ నాని తదితరులు పాల్గొన్నారు.

